క్లుప్తంగా

9వెదురు సైకిళ్ల పట్టివేత



పట్టుబడిన వెదురు సైకిళ్లు

రుద్రవరం: నల్లమల అడవి నుంచి సైకిళ్లపై వెదుర్లు తరలిస్తుండగా అటవీ శాఖ మొబైల్ పార్టీ బృందం డీఆర్వో నాగేంద్రనాయక్ దాడి చేసి స్వాధీనం చేసుకున్నారు. గురువారం రాత్రి చెలిమ రేంజి పెద్దకంబలూరు సెక్షన్ నుంచి అక్రమంగా వెదురు తరలిపోతున్నట్లు సమాచారం అందడంతో దాడి చేయగా వెదుర్లతో సహా 9 సైకిళ్లు పట్టుబడ్డాయని శుక్రవారం తెలిపారు. వెదురు సైకిళ్లను పెద్దకంబలూరులో ఉంచామని చెప్పారు.

మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ బదిలీ

నంద్యాల(సిటీ): స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్న వెంకటదాసును పల్నాడు జిల్లా మాచెర్ల మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ చేస్తూ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీలక్ష్మి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

చాగలమర్రి ఏఎస్‌ఐగా అబ్దుల్ నబి



చాగలమర్రి: ఏఎస్‌ఐగా షేక్ అబ్దుల్ నబి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన నంద్యాల జిల్లా కేంద్రంలో వీఆర్‌లో ఉన్నారు. కొన్ని నెలలుగా చాగలమర్రి ఏఎస్‌ఐ స్థానం ఖాళీగా ఉండటంతో సాధారణ బదిలీల్లో భాగంగా ఉన్నతాధికారులు ఆయనను ఇక్కడికి బదిలీ చేశారని ఎస్‌ఐ రమణయ్య తెలిపారు. గతంలో పోలీసు స్టేషన్‌లో సుమారు 22 మంది సిబ్బంది పనిచేస్తుండగా, ప్రస్తుతం 8 మంది మాత్రమే ఉన్నారు.

అవస్థలు తప్పించండి

నంద్యాలటౌన్: దివ్యాంగులు తమ సమస్యలను సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు విన్నవించుకోవటానికి మొదటి అంతస్తుకు వెళ్లాలంటే ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వారికి అనుకూలంగా ఉండేలా ఏర్పాటు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి నంద్యాల జిల్లా అధ్యక్షుడు గంగాధర్‌శెట్టి శుక్రవారం కోరారు. పాత భవనంలో మొదటి అంతస్తుకు ర్యాంప్ సౌకర్యం ఉన్నా చుట్టూ తిరిగి రావటానికి దివ్యాంగులు అవస్థలు పడుతున్నారన్నారు. కావున మొదటి అంతస్తుకు ర్యాంప్ సౌకర్యం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

నేడు రాయలసీమ నిజదర్శన దీక్ష

నంద్యాల (సెంట్రల్): సీమ సాగునీటి హక్కులపై ప్రజలను చైతన్యవంతులను చేయడంలో భాగంగా శనివారం రాయలసీమ నిజదర్శన దీక్ష నిర్వహిస్తున్నట్లు రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జ దశరథరామిరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. తాలూకా కార్యాలయం ఎదురుగా ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు దీక్ష చేయనున్నట్లు పేర్కొన్నారు.కృష్ణా జలాల పునః పంపిణీపై అక్టోబర్‌లో కేంద్రం తీసుకొచ్చిన చట్టం పర్యవసానాలు, కర్నూలులో కృష్ణా నది యాజమాన్యం బోర్డు ఏర్పాటు, సీమ అభివృద్ధికి చెరువుల నిర్మాణం, విభజన చట్టంలో పేర్కొన్న విధంగా తెలుగు గంగ, గాలేరు- నగరి, హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్టుల సత్వర పూర్తి, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, గుంతకల్లు రైల్వే జోన్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానాన్ని ఇక్కడే కొనసాగించడం తదితర అంశాల సాధనకు దీక్ష చేపట్టినట్లు పేర్కొన్నారు.

మన బడి అద్భుతం



గోవిందపల్లెలో తరగతి గదులను పరిశీలిస్తున్న పూర్వ విద్యార్థులు

శిరివెళ్ల: నాడు తాము చదువుకున్న పాఠశాలను ఇప్పుడు చూస్తే గుర్తుపట్టలేనంతగా మారిపోయింది. ఇప్పుడు అన్ని రకాల వసతులు కల్పించడంతో పాటు విద్యార్థులకు ఆధునిక పద్ధతిలో బోధన చేస్తుండటం అద్భుతమని పూర్వ విద్యార్థులు తెలిపారు. మండలంలోని గోవిందపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మన బడి నాడు- నేడు పూర్వ విద్యార్థుల పిలుపు కార్యక్రమం జరిగింది. పాఠశాల ఆవిర్భావం 1961 నుంచి నేటి వరకు పాఠశాల అభివృద్ధి, మన బడి నాడు -నేడు కింద ప్రభుత్వం కల్పించిన వసతులను హెచ్‌ఎం బాలనాగిరెడ్డి వారికి చూపించారు. పాఠశాల ఆదిలో గ్రామంలోని ఈశ్వర దేవాలయంలో ప్రారంభమైంది. 1978 లో శ్రీకాకుళం శేషమ్మ 7 ఎకరాల భూమిని పాఠశాలకు విరాళంగా ఇచ్చింది. దీంతో 4 తరగతి గదులతో సొంత భవనంలోకి పాఠశాల మారింది. పీపీ నాగిరెడ్డి, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ సుబ్బారెడ్డి తదితరులు ఇక్కడి విద్యార్థులే. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నాడు- నేడు మొదటి దశలో రూ. 22 లక్షలతో సదుపాయాలు కల్పించారు. మారిన బడిని చూసి పూర్వ విద్యార్థులు కమలాకర్, జగదీష్ తదితరులు పేర్కొన్నారు.



ఆధునిక బోధనకు ఏర్పాటు చేసిన ఐఎఫ్‌పీ ప్యానల్‌ను తిలకిస్తున్న పూర్వ విద్యార్థులు









దొర్నిపాడులో సహకార కేంద్రం వద్ద జెండా వందనం చేస్తున్న చైర్మన్, బర్డ్స్ పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, శిరివెళ్ల ఎంపీడీఓ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ, గోవిందపల్లెలో విద్యార్థులకు ట్యాబులను అందజేస్తున్న దృశ్యం

ఘనంగా గణతంత్ర వేడుక

ఆళ్లగడ్డ: భారత 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నియోజకవర్గంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో అధికారులు, నిర్వాహకులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐ రమేష్‌బాబు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. ఎస్‌ఐలు నగీనా, వెంకట్రరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు. కోర్టు సముదాయంలో జూనియర్ సివిల్ జడ్జి ఈశ్వర్ వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు పట్టణ అభివృద్ధికి చేసిన కృషిని ప్రశంసిస్తూ ఉత్తమ అధికారిగా కలెక్టర్ నుంచి అవార్డు అందుకున్నారు.

దొర్నిపాడు: మండలంలో గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ భూమా చెంచిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల ప్రెసిడెంట్ బత్తుల నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ మోహన్ నాయుడు, చంద్రశేఖర్‌రెడ్డి, సీఈఓలు ప్రసాద్, సుబ్బారావు, గుండుపాల సొసైటీ చైర్మన్ బాలవెంకటరెడ్డి, నాయకులు మనోహర్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, మద్దిలేటి, శాంతయ్య,శివరామిరెడ్డి, వెంకటసుబ్బనాయుడు, శ్రీనివాసరెడ్డి, వాసుడు, బత్తుల కృష్ణయ్య జెడ్పీటీసీ శకుంతల, సర్పంచులు మాధవీలత, మాధవీ, శివరామిరెడ్డి, సానిక దేవమణి, ఎంపీడీఓ సుబ్బారెడ్డి, తహసీల్దార్ జయప్రసాద్, సర్వేయర్ మల్లయ్య, ఏఎస్‌ఐలు మౌలాలి, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

చాగలమర్రి: మండలంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ సుభద్రమ్మ, ఎంపీడీఓ మహబూబ్‌దౌలా స్థానిక పంచాయితీ కార్యాలయంలో ఇన్‌చార్జీ ఈఓ నాగలమణి, పోలీసుస్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ శంకర్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఎం.కోటయ్య, వెలుగు కార్యాలయంలో ఏపీఎం నాగమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాయలంలో ఏఈ సలీం, పశువుల ఆసుపత్రిలో డాక్టర్ సాయిబాబా జాతీయ జెండా ఎగురవేసి, గౌరవ వందనం సమర్పించారు. అలాగే మండలంలోని గ్రామ సచివాలయ, ప్రభుత్వ కార్యాలయాలలో జెండాను ఎగురవేశారు. ముత్యాలపాడు గ్రామంలోని బర్డ్స్ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో 300 మీటర్ల జాతీయ జెండాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

రుద్రవరం: మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దారు రవీంద్రప్రసాదు,మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి, జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం సుబ్బరాయుడు, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్‌ఐ నిరంజన్‌రెడ్డి, అటవీ కార్యాలయంలో రేంజర్ శ్రీపతినాయుడుతో పాటు గ్రామ సచివాయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో బాలికలు నృత్య ప్రదర్శనలతో అలరించారు. ఎంపీపీ బాలస్వామి, మేజర్ పంచాయతీ సర్పంచ్ బైరి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





నంద్యాల మునిసిపల్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి, ఎమ్మెల్సీ ఇసాక్, కోర్టు ఆవరణలో జెండాకు వందనం చేస్తున్న జడ్జి ప్రతిభ

శిరివెళ్ల: మండలంలో శుక్రవారం రిపబ్లిక్‌డే ఘనంగా జరిగింది. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ నాయక్ వసీం, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ షేక్ మొయిద్దీన్, పోలీస్టేషన్‌లో ఎస్‌ఐ సురేష్, స్థానిక మేజర్ గ్రామ పంచాయతీలో సర్పంచు సాలమ్మ, ఉప సర్పంచు ఇంతియాజ్, కేడీసీసీ బ్రాంచ్‌లో మేనేజర్ రేణుక, యర్రగుంట్ల ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాళ్లు రామకృష్ణారెడ్డి, శ్రీనివాసులు, ఆయా గ్రామాలలో సర్పంచులు, ప్రజా ప్రతినిధులు జాతీయ జెండాను ఎగరవేశారు. గోవిందపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు అందజేచేశారు. ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, ఈఓఆర్డీ నాగేంద్ర, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బీ.అబ్దుల్ సలాం, మండల అధ్యక్షుడు ఇందూరి ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.



హరివరం ఉన్నత పాఠశాలలో విద్యార్థిని గడ్డం శ్రీహన్సికి నగదు పురస్కారం అందజేస్తున్న హెచ్‌ఎం, సొసైటీ చైర్మన్

ఉయ్యాలవాడ : మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రవికుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ రామాంజనేయరెడ్డి, జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం కృష్ణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే మండలంలోని పాఠశాలలు, గ్రామ సచివాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు జెడ్పీటీసీ కసాని పుణ్యలక్ష్మిదేవి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షురాలు బోరెడ్డి పద్మావతమ్మ, ఎంఈఓ వీరప్రతాప్‌రెడ్డి, రిటైర్డ్ హెచ్‌ఎం గుండం సుబ్బారెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. మండలంలోని హరివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2022-23 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో స్కూల్ టాపర్‌గా నిలిచిన గడ్డం శ్రీహన్సికి రూ. 10 వేల నగదును ప్రోత్సాహక బహుమతిగా అంబటి శంకర్‌రెడ్డి అందజేశారని హెచ్‌ఎం రామమోహన్‌రెడ్డి తెలిపారు. సింగిల్‌విండో అధ్యక్షుడు పల్లె మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



దొర్నిపాడులో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్



చాగలమర్రిలో జాతీయ పతాకానికి వందనం సమర్పిస్తున్న తహసీల్దార్ సుభద్రమ్మ



ఉయ్యాలవాడలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న తహసీల్దార్ రవికుమార్

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

నంద్యాల అర్బన్/నంద్యాల వ్యవసాయం/ బొమ్మలసత్రం/నంద్యాల సిటీ/నంద్యాలటౌన్/నంద్యాల న్యూటౌన్/గోస్పాడు: 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు సచివాలయాల్లో కూడా మూడు రంగుల జెండ రెపరెపలాడింది. నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు పలు కార్యాలయల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్, జేసీ రాహుల్ కుమార్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి గౌరవవందనం సమర్పించారు. జిల్లా ఎస్పీ కె రఘువీర్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు ఆధ్వర్యంలో ఎస్పీ కార్యాలయ ఆవరణలో జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. డీఆర్వో కార్యాలయంలో డీఆర్వో పుల్లయ్య, మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్‌బాషా, చైర్‌పర్సన్ మాబున్నిసా, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ పోలూరు మహేశ్వరరెడ్డి, ఆర్‌ఏఆర్‌ఎస్ కార్యాలయంలో శాస్త్రవేత్తలతో కలిసి ఏడీఆర్ వెంకటేశ్వర్లు జెండా ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడుతూ అతి పెద్ద లిఖిత రాజ్యాంగంతో ప్రపంచంలోని దేశాలన్నిటికీ భారత దేశం ఆదర్శంగా నిలిచిందన్నారు. అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసు, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళరెడ్డి, రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీతాఅమృతరాజ్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వార్డు ఇంచార్జులు పాల్గొన్నారు. అనంతరం మాజీ సైనికోద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎమెమ్మెల్యే శిల్పా రవి పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో..

నంద్యాల రైల్వే స్టేషన్‌లో స్టేషన్ మేనేజర్ దొరస్వామి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. విద్యుత్ శాఖ కార్యాలయంలో డీఈ అంథోని రాజు, ఏఈలు రామయ్య, రవికుమార్, జిల్లా రిజిస్ట్రార్ చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి గౌరవవందనం చేశారు. నంద్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రార్ సునంద జెండాను ఎగురవేశారు.



ఎస్పీ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న ఎస్పీ రఘువీర్‌రెడ్డి

తహసీల్దారు కార్యాలయంలో..

తహసీల్దార్ శ్రీనివాసులు, డీటీ రమాదేవి, ఎంఈఓ కార్యాలయ ఆవరణలో ఎంఈఓ బ్రహ్మం నాయక్ జెండాను ఆవిష్కరించారు. అలాగే నంద్యాల మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో వేడుకలు నిర్వహించారు.

ఏపీఎన్‌జీఓస్ కార్యాలయంలో..

ఎన్‌జీఓస్ అధ్యక్షుడు మణిశేఖర్‌రెడ్డి, కార్యదర్శి హుసేన్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు, దివ్యాంగుల, ఐఎంఏ సంఘం కార్యాలయంలో గౌరవాధ్యక్షుడు డాక్టర్ రవికృష్ణ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఐఎంఏ అధ్యక్షుడు జఫ్రుల్లా, రమణయ్య, వైద్యులు నర్మద, మాధవి, దీపక్ పాల్గొన్నారు. పట్టణంలోని పాఠశాలలు కళాశాలల్లో హెచ్‌ఎంలు, ప్రిన్సిపాళ్లు విద్యార్థులతో కలిసి వేడుకలు జరుపుకున్నారు. ఏపీ ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్, కార్యదర్శి పోల్‌రెడ్డి ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు.



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న శాస్త్రవేత్తలు



రుద్రవరం మోడల్ పాఠశాలలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న విద్యార్థులు

కోర్టు ఆవరణలో..

నాల్గవ అదనపు జిల్లా జడ్జి ప్రతిభా దేవి జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్, ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి రాధారాణి,ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ అర్చన, స్పెషల్ మేజిస్ట్రేట్ ఏసురత్నం, సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ రామిరెడ్డి గారి రాంభూపాల్‌రెడ్డి, బార్ అధ్యక్షుడు బొల్లెద్దుల రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా ప్రజారవాణాధికారి కార్యాలయంలో రీజనల్ మేనేజర్ శ్రీనివాసులు, జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో డాక్టర్ వెంకట రమణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ అధికారి శారదాబాయి, ఏవో చంద్రశేఖర్,డెమో రవీంద్రనాయక్ పాల్గొన్నారు.



ఆళ్లగడ్డలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న సీఐ రమేష్‌బాబు, ఎస్‌ఐలు నగీనా, వెంకటరెడ్డి.



రుద్రవరం పీహెచ్‌సీలో జెండా ఎగురవేస్తున్న వైద్యాధికారులు



గోస్పాడు తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న దృశ్యం

మెడికల్ కళాశాలలో..

మెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ స్వర్ణలత, వైస్ ప్రిన్సిపాల్ ఆనందకుమార్, బాలీశ్వరిలతో కలిసి జెండా ఎగురవేసి అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. జిల్లా సర్వజన ఆసుపత్రిలో సూపరింటెండెంట్ ప్రసాదరావు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

గోస్పాడులో...

మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ ఆర్థర్ సైమాన్, ఉపాధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, రాజు, ఎంపీడీఓ నాగఅనసూయ, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ విజయశేఖర్, ఎమ్మార్సీ వద్ద ఎంఈఓ అబ్దుల్‌కరీం, పోలీసుస్టేషన్ వద్ద ఎస్‌ఐ మల్లికార్జున, విద్యాలయాల్లో ప్రిన్సిపాళ్లు, హెచ్‌ఎంల ఆధ్వర్యంలో రిపబ్లిక్‌డే వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా మువ్వన్నెల జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు సాంస్కృతిక కార్యాక్రమాల,ఆటల పోటీలను నిర్వహించారు.



న్యాయదేవత విగ్రహానికి నమస్కరిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి ఈశ్వర్ వెంకటప్రసాద్



జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న డాక్టర్ వెంకటరమణ



నంద్యాల ప్రభుత్వాసుపత్రి సిబ్బందికి ప్రశంసా పత్రం అందజేస్తున్న వైద్యాధికారులు

భక్తి పారవశ్యం

రుద్రవరం: మండలంలోని ఆలమూరు గ్రామస్తులు అహోబిలేశుడి పార్వేట పల్లకీ మోసి భక్తిని చాటుకున్నారు.పార్వేట ఉత్సవాల్లో భాగంగా ఉత్సవమూర్తులు జ్వాలా నరసింహస్వామి, ప్రహ్లాదవరద స్వామి వారి పల్లకీని టీ.లింగందిన్నె,ఆలమూరు గ్రామాలకు చెందిన బోయిలు మోయడం ఆనవాయితీ. అయితే రుద్రవరం, ఆళ్లగడ్డ మండలాల్లోని పలు గ్రామాల్లో బోయిలు కాకుండా ఆయా గ్రామల ప్రజలే మోశారు. ఇందులో భాగంగా ఉత్సవ మూర్తుల పల్లకీ గ్రామానికి వచ్చిన మూడు రోజుల పాటు గ్రామస్తులే ఒక తెలుపు నుంచి మరో తెలుపు మీదకు చేర్చుతున్నారు. ఆయా ప్రాంతాల్లో స్వామి వార్లకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకుంటున్నారు. స్వామి వారి పల్లకీ రావడంతో గ్రామంలో తిరునాల వాతావరణం నెలకొంది. ప్రధాన రహదారికి ఇరువైపులా ఆంగళ్లు ఏర్పాటు చేయడంతో చిన్నారుల ఆట వస్తువులు, మహిళలు గాజుల కొనుగోల్లు, ఊయలలు ఊగడం వంటి వాటితో సందడి నెలకొంది.



ఆలమూరులో ఉత్సవమూర్తుల పల్లకీ మోస్తున్న గ్రామస్తులు

పంట రుణాలు రద్దు చేయాలి

నంద్యాల(న్యూటౌన్): రైతుల పంట రుణాలు రద్దు చేసి మద్దతు ధరల చట్టం తీసుకురావాలని, కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి ఉపాధి పథకంలో కూలి పెంచాలని రైతు కార్మిక, కర్షక ఐక్యవేదిక నాయకులు కోరారు. సీపీఎం కార్యాలయం నుంచి పద్మావతినగర్ ఆర్చ్ మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు ట్రాక్టర్, బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభకు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ అధ్యక్షత వహించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్‌కుమార్, రాయలసీమ సాగునీటి సాధన సమితి కన్వీనర్ బొజ్జా దశరథరామిరెడ్డి, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్, శంకరయ్య మాట్లాడారు.



మాట్లాడుతున్న నాయకులు

పెరిగిన అపరాల సాగు


- జిల్లాలో 50 వేల ఎకరాలకు పైగా సాగు
- రబీలో అధికంగా అంతర పంటలుగా వేసిన రైతాంగం
- విత్తనాలు పంపిణీ చేసిన ప్రభుత్వం

నంద్యాల(సెంట్రల్): రైతులు అంతర పంటల సాగుకు మొగ్గు చూపుతున్నారు. తక్కువ నీటి వినియోగంతో పండించే పంటలను సాగుచేస్తూ తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్, రబీలో వర్షాధారంగా కంది, మినుము, పెసర, అలసంద, కొర్రలు, సజ్జలు, ఆముదాలు సాగు చేశారు. ప్రస్తుతం కంది పంట కోతకు సిద్ధంగా ఉంది. మిగతా పంటలు పూత, పిందె, కాయ దశలో ఉన్నాయి. రబీలో జిల్లా వ్యాప్తంగా కంది 32,130, మినుము 9,198, ఆముదాలు 5,875, సజ్జలు 4,423, పెసర 1,851 ఎకరాల్లో అపరాలను అంతర, ప్రధాన పంటలుగా రైతులు సాగు చేశారు. వర్షాభావ పరిస్థితులు నెలకొనటంతో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ముందుగానే వరి లాంటి నీటి అవసరం ఎక్కువగా ఉన్న పంటల స్థానంలో అపరాల పంటలు సాగు చేసేలా రైతుల్ని చైతన్యవంతం చేసి భారీగా విత్తనాలు పంపిణీ చేసింది. దిగుబడులు ఆశాజనకంగా ఉండటం, ధరలు అధికంగా ఉండటంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మినుము, కందులకు కాస్త చీడ పీడల బాధ ఎక్కువగా ఉన్నా అనుకున్న మేర దిగుబడులు వచ్చే అవకాశం ఉంది.



గడివేముల మండలం బూజునూరు వద్ద సాగైన కొర్ర పంట

సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



రైతులు అంతర పంటలు, చిరుధాన్యాలు సాగు చేయటం మంచిది. వీటి వల్ల మంచి దిగుబడి, ఆదాయం వస్తుంది. ప్రస్తుతం అంతర పంటను మచ్చ పురుగులు, కాయ తొలుచు పురుగులు ఆశిస్తున్నాయి. వీటి నివారణకు వేప నూనె లీటరు నీటిలో 0.5 ఎంఎల్ లేక క్లోరిపైరిఫాస్ మందును లీటరు నీటిలో 1.5 ఎంఎల్ మందును కలిపి పిచికారీ చేస్తే పురుగులను నివారించి, మంచి దిగుబడి సాధించవచ్చు.

– మోహనరావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి, నంద్యాల